

‘కింజరాపు’ కుటుంబానికి కలిసొచ్చిన వేళ..

2024 సార్వత్రిక ఎన్నికలు కింజరాపు కుటుంబానికి కలిసొచ్చాయి. టెక్కలి నుంచి బాబాయ్ అచ్చెన్నాయుడు ఎమ్మెల్యేగా గెలుపొంది మంత్రిగా ప్రమాణం చేయడం, అబ్బాయి రామ్మోహన్ నాయుడు ఎంపీగా గెలుపొంది కేంద్రంలోని ఎన్డీఏ ప్రభుత్వంలో పౌర విమానయాన శాఖా మంత్రిగా ప్రమాణం చేశారు. వీటిని గమనించిన సిక్కోలు ప్రజలు అక్కడ అబ్బాయి, ఇక్కడ బాబాయి అంటూ చర్చించుకుంటున్నారు. దీనిబట్టి కింజరాపు కుటుంబంపై టీడీపీ అధినేత చంద్రబాబుకు ఉన్న అభిమానం అర్థమవుతోంది.



- జిల్లా నుంచి ఒక్కరికే అవకాశం
- కేశరపల్లిలో మంత్రిగా ప్రమాణం
- నేడో రేపో శాఖ కేటాయింపు
- హర్షం వ్యక్తం చేస్తున్న జిల్లావాసులు

అచ్చెన్నకే చాన్స్

(శ్రీకాకుళం-ఆంధ్రజ్యోతి/టెక్కలి)

తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు, టెక్కలి ఎమ్మెల్యే కింజరాపు అచ్చెన్నాయుడుకు అమాత్య పదవి లభించింది. తన అన్న ఎర్రన్నాయుడు స్ఫూర్తితో అచ్చెన్నాయుడు రాజకీయాల్లోకి వచ్చారు. తండ్రి దాలినాయుడు ఉపాధ్యాయుడు. విశాఖప ట్నంలో బీఎస్సీ చదువును మధ్యలో ఆపివేసి అచ్చెన్నాయుడు రాజకీయాల్లోకి ప్రవేశించారు. 1996లో జరిగిన ఉప ఎన్నికల్లో హరిశ్చంద్రపురం నియోజకవర్గం నుంచి పోటీచేసి ఎమ్మెల్యేగా గెలుపొందారు. 1999, 2004 ఎన్నికల్లో కూడా ఇదే నియోజకవర్గం నుంచి పోటీ చేసి విజయం సాధించారు. నియోజకవర్గాల పునర్విభజన అనంతరం 2009లో టెక్కలి నియోజకవర్గం నుంచి పోటీచేసి తొలిసారిగా ఓటమి చవిచూశారు. అనంతరం 2014 నుంచి ఇప్పటివరకు వరుసగా టెక్కలి నుంచే గెలుపొందుతున్నారు. 2014లో రాష్ట్ర రవాణా శాఖ మంత్రిగా, ఆ తర్వాత కార్మిక శాఖ మంత్రిగా పని చేశారు. టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడిగా కూడా ఆయనకు చంద్రబాబు అవకాశం కల్పించారు. జిల్లా నుంచి ఈ దఫా అచ్చెన్నాయుడుకు మాత్రమే మంత్రి పదవి లభించింది. నేడో రేపో శాఖను కేటాయించనున్నారు. ఇదిలా ఉండగా మంత్రి పదవిని ఆశించినవారిలో ఆమదాలవలస ఎమ్మెల్యే కూన రవికుమార్ కూడా ఉన్నారు. ఆయనకు చీఫ్ విప్ పదవి ఇస్తారని ప్రచారం జరుగుతోంది. అచ్చెన్నకు మంత్రి పదవి రావడంతో జిల్లాలో హర్షాతిరేకాలు వ్యక్తమవుతున్నాయి. ఆయన స్వగ్రామం నిమ్మాడలో ప్రజలు బాణసంచా కాల్చి సంబరాలు చేసుకున్నారు. గ్రామస్థులు అచ్చెన్నాయుడు ఇంటికి వచ్చి సందడి చేశారు.

పులకించిన టెక్కలి

‘కింజరాపు అచ్చెన్నాయుడు అను నేను’ అంటూ బుధవారం ప్రమాణ స్వీకారం చేసిన సమయంలో టెక్కలి నియోజకవర్గం పులకించింది. జై చంద్రబాబు.. జై అచ్చెన్న అంటూ ప్రజలు నినాదాలు చేశారు. 2019లో అధికారంలోకి వచ్చిన వైసీపీ ప్రభుత్వం అచ్చెన్నపై కక్షసాధింపు చర్యలకు దిగింది. కేసులపై కేసులు నమోదు చేస్తూ ఆయన్ను బెదిరించేందుకు యత్నించి ంది. స్కిల్ డెవలప్‌మెంట్ కేసులో అవినీతి జరిగిందంటూ 78 రోజుల పాటు జైలులో పెట్టారు. పంచాయతీ ఎన్నికల్లో దౌర్జన్యం చేశారంటూ 10 రోజులు జైలుకు తరలించారు. వివిధ రీతుల్లో అనేక అవమానాలకు గురిచేసినా వాటన్నింటిని ఎదురొడ్డి పోరాడారు. టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడిగా ఉంటూ ఉమ్మడి శ్రీకాకుళం జిల్లాలోని 10 అసెంబ్లీ స్థానాలను టీడీపీ కైవసం చేసుకోవడంతో ఆయన గ్రాఫ్ ఒక్కసారి భారీగా పెరిగింది.

టెక్కలిని వరించిన మంత్రి పదవులు..

టెక్కలి నియోజకవర్గాన్ని మంత్రి పదవులు వరించిన సందర్భాలు అనేకం ఉన్నాయి. దివంగత ముఖ్యమంత్రి, టీడీపీ వ్యవస్థాపకుడు ఎన్టీఆర్ ఇదే నియోజక వర్గం నుంచి 1994లో గెలుపొంది ముఖ్యమంత్రి పీఠం అధిరోహించారు. అలాగే, కింజరాపు అచ్చెన్నాయుడు రెండు పర్యాయాలు కేబినెట్‌లో చోటు దక్కించుకున్నారు. ఇదే నియోజకవర్గానికి చెందిన డాక్టర్ కిల్లి కృపారాణి 2009-14 మధ్య ఎంపీగా ఎన్నికై కాంగ్రెస్ ప్రభుత్వంలో కేంద్రమంత్రిగా వ్యవహరించారు. దీంతో మంత్రి పదవులు టెక్కలికి వరించడం ఆనవాయితీగా మారిందన్న చర్చ సాగుతోంది.



చంద్రబాబు ప్రమాణ స్వీకారాన్ని వీక్షించిన ప్రజలు

కలెక్టరేట్: ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రివర్గ సహచరుల ప్రమాణస్వీకారాన్ని జిల్లా ప్రజలు ఉత్సాహంగా వీక్షించారు. టీవీలు, సెల్‌ఫోన్లతో పాటు బిగ్ స్క్రీన్‌లపై తిలకించి సందడి చేశారు. శ్రీకాకుళం బాపూజీ కళామందిర్‌లో ఏర్పాటు చేసిన ప్రత్యక్ష ప్రసారాన్ని జిల్లా మహిళా సమాఖ్య ప్రతినిధులతో కలిసి జిల్లా రెవెన్యూ డివిజనల్ అధికారి సిహెచ్.రంగయ్య, ఇతర జిల్లా అధికారులు తిలకించారు.

← బాపూజీ కళామందిర్‌లో ప్రత్యక్ష ప్రసారాన్ని వీక్షిస్తున్న మహిళలు

సీఎం చీఫ్ సెక్రటరీగా జలుమూరు వాసి

- సైరిగాం గ్రామానికి చెందిన రవిచంద్రకు అరుదైన అవకాశం



ముద్దాడ రవిచంద్ర

జలుమూరు, జూన్ 12: జలుమూరు మండలం సైరిగాం గ్రామానికి చెందిన ఐఏఎస్ అధికారి ముద్దాడ రవిచంద్రకు అరుదైన అవకాశం లభించింది. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు చీఫ్ సెక్రటరీగా ఆయన బుధవారం బాధ్యతలు చేపట్టారు. రవిచంద్రది రైతు కుటుంబం. తండ్రి భాస్కరరావు రైతు. తల్లి లక్ష్మి సైరిగాం సర్పంచ్‌గా రెండు పర్యాయాలు పనిచేశారు. రవిచంద్ర పెద్దన్నయ్య రామకృష్ణ న్యాయవాది. రెండో అన్నయ్య శ్రీనివాసరావు క్లాస్-1 కాంట్రాక్టరు. రవిచంద్ర ఎల్‌కేజీ నుంచి పదో తరగతి వరకు వైజాగ్‌లోని ఓ ప్రైవేటు స్కూలులో చదివారు. వైజాగ్ కృష్ణా కాలేజీలో ఇంటర్, కాకినాడ జేఎన్‌టీయూ ఇంజనీరింగ్ పూర్తి చేశారు. 1996లో ఐఏఎస్ సాధించి ఉమ్మడి రాష్ట్రంలోని ఆదిలాబాద్ సబ్ కలెక్టర్‌గా తొలిసారి బాధ్యతలు చేపట్టారు. అనంతరం చిత్తూరు డీపీఈవీగా, రంగారెడ్డి జేసీగా, నెల్లూరు, చిత్తూరు కలెక్టర్‌గా పని చేశారు. 2014 నుంచి 2019 వరకు టీడీపీ ప్రభుత్వ హయాంలో ఆరోగ్యశాఖ ఎండీగా, ఫైనాన్స్ శాఖ కార్యదర్శిగా రవిచంద్ర పనిచేశారు. ఆరోగ్యశాఖ ఎండీగా జిల్లాలోని నరసన్నపేట, బుడితి సీహెచ్‌సీలతో పాటు అనేక ప్రాథమిక ఆరోగ్యకేంద్రాలకు భవనాల సదుపాయం కల్పించారు. స్వగ్రామం సైరిగాంలో తన సొంత స్థలంలో అన్ని సదుపాయాలతో పీహెచ్‌సీని ఏర్పాటు చేశారు. సీఎంవో చీఫ్‌గా రవిచంద్ర బాధ్యతలు చేపట్టడంతో స్వగ్రామంలో ప్రజలు సంబరాలు చేసుకుంటున్నారు.

బడి గంట మోగింది

- నేటి నుంచి పాఠశాలలు పునఃప్రారంభం
- పంపిణీకి సిద్ధం చేసిన స్టూడెంట్ కిట్లు



నరసన్నపేట మండల కేంద్రానికి చేరిన పాఠ్యపుస్తకాలు

నరసన్నపేట, జూన్ 12: బడి గంట మోగింది. 50 రోజుల అనంతరం గురువారం నుంచి ప్రభుత్వ, ప్రైవేటు పాఠ శాలలు తెరచుకోనున్నాయి. జిల్లాలో ఉన్నత, ప్రాథమికోన్నత, సెకండరీ పాఠశాలలు 3,035 ఉన్నాయి. వీటిలో ప్రభుత్వ పాఠశాలలు 2,655 కాగా, ప్రైవేటు పాఠశాలలు 397 ఉన్నాయి. వీటిలో సుమారు 2,83,786 మంది విద్యార్థులు ఈ ఏడాది చదువుకోనున్నారు. వీరంతా పాఠశాలలకు వెళ్లేందుకు సన్నద్ధమవుతున్నారు. ఇప్పటికే ప్రభుత్వ పాఠశాలల తరగతి గదులను శుభ్రం చేశారు. జిల్లాలోని 1,73,743 మంది ప్రభుత్వ విద్యార్థులకు గురువారం నుంచి స్టూడెంట్ కిట్లను పంపిణీ చేసేందుకు విద్యాశాఖ అధికారులు ఏర్పాట్లు చేశారు. ఇప్పటికే మండల స్టాక్ కేంద్రాల నుంచి పాఠశాలలకు కిట్లను చేర వేశారు. మధ్యాహ్న భోజన పథకం కూడా పటి ష్టంగా అమలు చేసేందుకు చర్యలు చేపడు తున్నారు. విద్యార్థులకు 14,56,326 పాఠ్యపుస్త కాలు అవసరమని ఇండెంట్ పెట్టారు. ఇప్పటికే 52 శాతం అంటే 7,51,415 పాఠ్య పుస్తకాలు జిల్లాకు చేరాయి. మిగతా పుస్తకాలు కూడా త్వరలో వచ్చే అవకాశం ఉంది. ఏడో తరగతి సంబంధించి రెండు సబ్జెక్టుల పుస్తకాలు రాగా, 8,9,10 తరగతులకు అన్ని పాఠ్యపుస్తకాలు వచ్చా యి. రాష్ట్రంలో టీడీపీ ప్రభుత్వం అధికారంలోకి రావడంతో విద్యాశాఖ అధికారులు జగనన్న విద్యా కిట్ల పేరును తొలగించారు. వాటిని స్టూడెంట్ కిట్లుగా మార్పుచేశారు. ఈ కిట్లలో బ్యాగ్, బూట్లు, నోట్ పుస్తకాలు, డిక్షనరీలు, బెల్టులు ఉన్నాయి. ప్రస్తుతానికి జిల్లాకు 1,73,723 బ్యాగులు, 11,01,578 నోట్‌పుస్తకాలు పూర్తిస్థాయిలో చేరాయి. ఇంకా యూనిఫాం, బెల్టులు, బూట్లు, డిక్షనరీలు రావల్సి ఉంది. గత వైసీపీ ప్రభుత్వ పాలకుల నిర్లక్ష్యంతో ఈ ఏడాది పాఠశాలల ప్రారంభం నాటికి విద్యార్థులకు బూట్లు, పాఠ్యపుస్తకాలు, యూనిఫాం అరకొరగా చేరాయి. ప్రస్తుతం టీడీపీ ప్రభుత్వం అధికారంలోకి రావడంతో విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా పూర్తిస్థాయిలో పాఠ్యపుస్తకాలు, ఇతర ఉపకరణాలను పంపిణీ చేసేందుకు అధికారులు చర్యలు చేపడుతున్నారు.

వారంలోగా పంపిణీ చేస్తాం..

పాఠ్య పుస్తకాలను పాఠశాలలు ప్రారంభమైన వారం రోజుల్లోనే పంపిణీ చేస్తాం. ఇప్పటికే వచ్చిన పాఠ్య పుస్తకాలను గురువారం నుంచి పంపిణీ చేయాలని ఎంఈవోలకు ఆదేశాలు జారీ చేశాం. ఎండీఎం సక్రమంగా నిర్వహించాలని సూచించాం. యూనిఫాం, బూట్లు వచ్చిన వెంటనే మండల కేంద్రాలకు పంపిణీ చేస్తాం.

-కె.వెంకటేశ్వరరావు, డీఈవో, శ్రీకాకుళం



విద్యార్థులకు పంపిణీ చేసేందుకు సిద్ధం చేస్తున్న బ్యాగ్‌లు

సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి

- డీఎంహెచ్‌వో మీనాక్షి



వైద్యాధికారులతో మాట్లాడుతున్న డీఎంహెచ్‌వో మీనాక్షి

పోలాకి, జూన్ 12: సీజనల్ వ్యాధులపై సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని డీఎంహెచ్‌వో డాక్టర్ బొడ్డేపల్లి మీనాక్షి అన్నారు. బుధవారం గుప్పెడుపేట పీహెచ్‌పీ పరిధి జోగంపేటలో నిర్వహించిన మెగా వైద్య శిబిరాన్ని పరిశీలించారు. ప్రస్తుతం వాతావరణంలో వచ్చిన మార్పులతో వర్షాలు కురిసే అవకాశం ఉందని, అందువల్ల అంటు వ్యాధులు ప్రబలకుండా చర్యలు తీసుకోవాలన్నారు. పరిసరాలు పరిశుభ్రంగా ఉంచాలన్నారు. గ్రామాల్లో నిర్వహించే వైద్య శిబిరాలను ప్రజలు వినియోగించుకోవాలన్నారు. ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవా లన్నారు. పాము, కుక్క కాటుకు పీహెచ్‌సీల్లో ఇంజక్షన్లు ఉన్నాయన్నారు. అనంతరం గుప్పెడుపేట పీహెచ్‌సీని సందర్శించి రికార్డులను పరిశీలించారు. కార్యక్రమంలో జిల్లా మలేరియా అధికారి పీవీ సత్యనారాయణ, వైద్యాధికారి డా.చందన్, రతన్ రాజు పాల్గొన్నారు.

క్షణికావేశంలో యువతి ఆత్మహత్య


అభి (ఫైల్)

శ్రీకాకుళం క్రైం: తన మాటకు అన్న అడ్డు చెప్పాడన్న క్షణికావేశంలో ఓ యువతి నిండు జీవితాన్ని బలితీసుకుంది. కుటుంబ సభ్యులు, పోలీసులు తెలిపిన వివరాల మేరకు.. నగరంలోని మంగువారితోటలో నివసిస్తున్న బొంత రమణి, హేమగిరిరావులకు ఇద్దరు కుమారులు, ఒక కుమార్తె ఉన్నారు. కుమార్తె అభి(17) ఇంటర్ సెకెండియర్ చదువుతుంది. మంగళవారం తండ్రి హిమగిరిరావు చేపలు తీసుకొచ్చాడు. మధ్యాహ్నం భోజన సమయంలో కూర విషయంలో అభి తన పెద్ద అన్నయ్య జగదీష్‌తో వాగ్వాదానికి దిగింది. సహజంగా చిన్నతనం నుంచి మొండితనంగా ఉండే అభి.. తన మాటకు అన్నయ్య అడ్డు చెప్పడంతో సాయంత్రం ఐదు గంటల వరకు ఎవరితో మాట్లాడకుండా బయట గదిలోనే కూర్చుంది. రాత్రి 7.45 గంటల సమయంలో తల్లి రమణి వంట చేయడానికి వెళ్లగా.. అభి కనిపించకపోవడంతో హేమగిరిరావుకు చెప్పింది. ఇంట్లో వెతుకుతూ ముందు గదిలో చూడగా.. కిటికీ కర్టన్ పైపునకు చున్నీతో ఉరివేసుకుని కనిపించింది. దీంతో వెంటనే అభిని ఆటోలో రిమ్స్‌కు తరలించగా అప్పటికే మృతి చెందినట్టు వైద్యులు నిర్ధారించారు. సమాచారం అందుకున్న వన్‌టౌన్ ఎస్ఐ-2 పి.కామేశ్వరరావు ఘటనా స్థలాన్ని పరిశీలించారు. తల్లి రమణి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

కోళ్ల వ్యాన్ బోల్తా

లావేరు: బెజ్జిపురం జంక్షన్ సమీపంలో గల జాతీయ రహదారి పై బుధవారం ఉదయం జరిగిన రోడ్డు ప్రమాదంలో కోళ్ల వ్యాన్ బోల్తాపడింది. వివరాల్లోకి వెళ్తే.. శ్రీకాకుళం వైపు నుంచి విశాఖ వైపు వెళ్తున్న కోళ్ల వ్యాన్ అదుపు తప్పి బోల్తాపడడంతో సుమారు 1500 కోళ్లు మృతి చెందాయి. ఈ ప్రమాదంలో వ్యాన్ డ్రైవర్, క్లీనర్లకు తీవ్ర గాయాలైయ్యాయి. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని స్థానికుల సాయంతో సహాయక చర్యలు చేపట్టారు. ఈ ఘటనపై లావేరు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

బొల్లినేని మెడ్‌స్కిల్స్ విద్యార్థినికి బ్రిటన్‌లో కొలువు

- ఏడాదికి రూ.37 లక్షలు వేతనం


నిస్సీ లియోన్‌ను అభినందిస్తున్న చీఫ్ మెంటార్ బొల్లినేని భాస్కరరావు

శ్రీకాకుళం రూరల్: బొల్లినేని మెడ్‌స్కిల్స్‌కు చెందిన పారామెడికల్ విద్యార్థినికి బ్రిటన్‌లో కొలువు లభించింది. గుంటూరు జిల్లా తెనాలికి చెందిన నన్నం నిస్సీ లియోన్ రాగోలు జెమ్స్ ఆసుపత్రి ప్రాంగణంలో ఉన్న 'బొల్లినేని మెడ్‌స్కిల్స్'లో బీఎస్సీ కార్డియాలజీ పూర్తిచేసింది. అనంతరం ఇంటర్న్‌షిప్ కోసం సికింద్రాబాదలో కిమ్స్ హాస్పిటల్‌లో చేరి అక్కడ శిక్షణ పొందుతూనే ఇంగ్లిషులో నైపుణ్య శిక్షణను తీసుకుంది. బ్రిటన్‌లో నేషనల్ హెల్త్ సర్వీస్‌కు చెందిన ప్రముఖ ఆసుపత్రిలో ఉద్యోగిగా నిస్సీ ఎంపికైంది. ఏడాదికి రూ.37 లక్షల వేతనం ఆమెకు లభించనుంది. మొట్టమొదటిసారిగా బీఎస్సీ నుంచి పారామెడికల్ విద్యార్థిని ఇంత ఘనతను సాధించినందుకు ఆమెను జెమ్స్ మెడికల్ కాలేజీ చీఫ్ మెంటార్ డాక్టర్ బొల్లినేని భాస్కరరావు అభినందించారు. సంకల్పం, నైపుణ్యం ఉంటే విజయం రుజువైందన్నారు. బొల్లినేని మెడ్‌స్కిల్స్ సంస్థ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ నాగేశ్వరరావు అభినందించారు.

బాలకార్మిక వ్యవస్థను నిర్మూలిద్దాం



నినాదాలు చేస్తున్న నర్సింగ్ విద్యార్థినులు, అధ్యాపకులు

శ్రీకాకుళం అర్బన్: ప్రతీ ఒక్కరూ బాలకార్మిక వ్యవస్థ నిర్మూలనకు కృషి చేయాలని రిమ్స్ నర్సింగ్ కళాశాల ప్రోగ్రాం అధికారిణి, లెక్చరర్ కె.పద్మావతి, ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ ఎం.మిచెల్ పిలుపునిచ్చారు. నర్సింగ్ కళాశాల ఆవరణలో మంగళవారం ప్రపంచ బాల కార్మిక వ్యతిరేక దినోత్సవం సందర్భంగా ప్రోగ్రాం అధికారిణి పద్మావతి ఆధ్వర్యంలో నర్సింగ్ విద్యార్థినులతో కలిసి ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులంతా నిబద్ధతతో పనిచేద్దాం బాల కార్మిక వ్యవస్థను నిర్మూలిద్దామంటూ నినాదాలు చేశారు. కార్యక్రమంలో అసిస్టెంట్ ప్రొఫెసర్ ఉషా పన్నాగవేణి, ఏపీవో పి.సునీత విద్యార్థినులు తదితరులు పాల్గొన్నారు.

మట్టి నమూనా సేకరణ ప్రారంభం

సోంపేట: నేల స్వభావం తెలుసుకొనేందుకు మట్టి నమూనా పరీక్షలు ఎంతో అవసరమని ఏవో బీనర్సింహమూర్తి కోరారు. బారువలో మట్టి నమూన పరీక్షలను బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 2024 సంవత్సరానికి గాను 694 మట్టి నమూనా సేకరణ లక్ష్యంగా నిర్ణయించినట్టు తెలిపారు. నమూనా తీసి భూసార కేంద్రానికి పంపించాలని వ్యవసాయ సహాయకులకు సూచించారు. నైరుతి రుతుపవనాలు వర్షాలు కురిసేలోపు పూర్తిచేయాలని కోరారు.

టీడీపీ సంబరాలు


పాతపట్నం: ఏలూరు శ్రీకనకదుర్గమ్మ గుడిలో పూజలు చేస్తున్న మండల టీడీపీ నేతలు


సరుబుజ్జిలి: కేక్ కట్ చేస్తున్న దృశ్యం


మెళియాపుట్టి: కూడలిలో కేక్ కట్ చేస్తున్న నేతలు


పలాస: కేటీ రోడ్డు బస్టాప్ వద్ద..

టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడు రాష్ట్ర ముఖ్యమంత్రిగా బుధవారం ప్రమాణ స్వీకారం చేసిన సందర్భంగా జిల్లాలో ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలు సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా దేవాలయాల్లో పూజలు చేశారు. బాణసంచా కాల్చి, మిఠాయిలు పంచిపెట్టి ఆనందంగా గడిపారు. అలాగే మంత్రిగా కింజరాపు అచ్చెన్నాయుడు ప్రమాణం చేసిన సందర్భంగా హర్షం వ్యక్తం చేసి మిఠాయిలు పంచిపెట్టారు.

\- ఆంధ్రజ్యోతి బృందం


మందస: చంద్రబాబు చిత్రపటానికి పాలాభిషేకం చేస్తున్న కార్యకర్తలు


ఎల్ఎన్ పేట: పెద్దకొల్లివలసలో కేక్‌కట్ చేసి..


పోలాకి: కేక్‌కట్ చేసి సంబరాలు చేస్తున్న టీడీపీ క్యాడర్


కంచిలి: బాణసంచా కాలుస్తున్న టీడీపీ నాయకులు


సంతబొమ్మాళి: బోరుభద్రలో కొబ్బరికాయలు కొట్టి మొక్కులు తీరుస్తున్న కార్యకర్తలు


లావేరు: తాళ్లవలసలో క్షీరాభిషేకం..


ఇచ్ఛాపురం: శివాలయంలో పూజలు చేస్తున్న టీడీపీ నాయకులు

ఆదిత్యుని సన్నిధిలో శృంగేరి విరూపాక్ష పీఠాధిపతి


భారతి స్వామివారికి జ్ఞాపికను అందిస్తున్న దృశ్యం

అరసవల్లి: ఆరోగ్యప్రదాత అయిన అరసవల్లి సూర్యనారాయణ స్వామి వారిని శృంగేరి విరూపాక్ష పీఠాధిపతి గంభీరం భారతి స్వామి వారు బుధవారం దర్శించుకునన్నారు. వారికి ఆలయ అర్చకులు స్వాగతం పలికి వేదమంత్రాలతో ఆశీర్వదించారు. వారికి స్వామివారి జ్ఞాపికనున ఆలయ సీనియర్ అసిస్టెంట్ కృష్ణమాచార్యులు వారికి అందజేశారు.

ముగిసిన యోగా తరగతులు


యోగాలో పాల్గొన్న వారు

శ్రీకాకుళం కల్చరల్: స్థానిక ఆర్ట్ ఆఫ్ లివింగ్ హ్యాపినెస్ సెంటర్‌లో సుదర్శన్ క్రియ సాధన నిర్వహించారు. ఈ సందర్భంగా సెంటర్‌లో గత ఆరు రోజులుగా జరుగుతున్న యోగా తరగతులు ముగింపోత్సవంలో ఆర్ట్ ఆఫ్ లివింగ్ జిల్లా ప్రతినిధి డాక్టర్ కింజరాపు అమ్మన్నాయుడు మాట్లాడుతూ.. ఆనందంతో సంబంధాలను, సంతోషాలను పొందాల్సిన మనిషి అహంతో దూరం చేసుకొంటున్నారన్నారు. నేను, నాది అనే అహమే అనేక సమస్యలకు మూలమవుతుందని, ఈ అహంతోనే నేడు ప్రపంచం యావత్తూ దహించుకుపోతుందన్నారు. యోగా టీచర్లు దేసూళ సురేంద్ర, కేఎస్ఎన్ మూర్తి, వారణాసి సందీప్, రేణుకా, వలంటీర్లు వెంకటరమణ, అవినాష్, వైకుంటరావు, కాత్యాయని తదిరులు పాల్గొన్నారు.చౌదరి శ్రీనివాస్, రేణుకా బృందం భక్తి గీతాలు ఆలపించారు.

ప్రకృతి వ్యవసాయంతో అధిక దిగుబడి

ఆమదాలవలస: ప్రకృతి వ్యవసాయంతో అధిక పంట దిగుబడులు సాధించవచ్చునని రాష్ట్ర ప్రకృతి వ్యవసాయ విభాగం ఎన్ఎఫ్ఏ రాజా అన్నారు. బుధవారం నిమ్మతొర్లాడలో సిబ్బందితో ప్రకృతి వ్యవసాయంపై సమీక్షించారు. రికార్డులను పరిశీలించి సూచనలు చేశారు. అనంతరం ప్రకృతి వ్యవసాయం విధానంలో సాగు చేస్తున్న క్షేత్రాలను సందర్శించారు. కార్యక్రమంలో ప్రకృతి వ్యవసాయ సిబ్బంది బాబ్జీ, శ్రీనివాస్, మాస్టర్ ట్రైనర్ లక్ష్మీనాయుడు పాల్గొన్నారు.

ఫారం-16 అందుబాటులో ఉంచాలి


అధికారికి వినతిపత్రం అందిస్తున్న దృశ్యం

ఆమదాలవలస: పెన్షనర్లకు ఫారం-16 అందుబాటులో ఉంచాలని ఆ సంఘ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు సురవరపు శిమ్మినాయుడు, బొడ్డేపల్లి జనార్దనరావు కోరారు. ఈ మేరకు బుధవారం స్థానిక సబ్ ట్రెజరీ అధికారి ఎస్.సువర్ణరాజుకు వినతిపత్రం అందించారు. దీనిపై స్పందించిన ఆయన నేటి నుంచి ఫారం-16 అందుబాటులో ఉంచుతామన్నారు పెన్షనర్లు ఈ నెల 15వ తేదీ నుంచి వచ్చే నెల 31వ తేదీలోగా ఈఫైలింగ్ చేసుకోవాలని, సబ్ ట్రెజరీ అధికారి తెలిపారని ఆ సంఘ నాయకులు తెలిపారు. కార్యక్రమంలో పెన్షనర్ల సంఘ గౌరవాధ్యక్షుడు బొడ్డేపల్లి మోహన్‌రావు, కోశాధికారి హెచ్‌వీ సత్యనారాయణ, పేడాడ భానోజీరావు పాల్గొన్నారు.

హామీలను నిలబెట్టుకోవాలి


మాట్లాడుతున్న సంఘ జాతీయ కార్యదర్శి వెంకట్

అరసవల్లి: కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం తెలుగు రాష్ట్రాల ప్రజలకు ఇచ్చిన హామీలను నిలబెట్టుకోవాలని వ్యవసాయ కార్మిక సంఘం జాతీయ కార్యదర్శి వెంకట్ డిమాండ్ చేశారు. శ్రీకాకుళం పర్యటనకు వచ్చిన ఆయన బుధవారం స్థానిక జిల్లా కార్యాలయంలో జరిగిన సమావేశంలో పాల్గొని మాట్లాడారు. పంటలకు మద్దతు ధరల చట్టం తీసుకురావాలని, విద్యుత్తు సవరణ బిల్లును వెనక్కు తీసుకోవాలని, గ్రామీణ ఉపాధి హామీ చట్టం పని దినాలను పెంచాలని, ప్రజా పంపిణీ వ్యవస్థను పటిష్టం చేయాలన్నారు. సమావేశంలో జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు సిర్ల ప్రసాద్, గంగరాపు సింహాచలం, జి.ఈశ్వరమ్మ తదితరులు పాల్గొన్నారు.

ఉద్యమాల వైపు మొగ్గుచూపాలి

ఆమదాలవలస: అస్తిత్వ ఉద్యమాల వైపు యువత మొగ్గు చూపాలని వ్యవసాయ కార్మిక సంఘం ఆలిండియా కార్యదర్శి బి.వెంకట్ అన్నారు. బుధవారం పురపాలక సంఘంలోని ఓ ప్రైవేట్ ఫంక్షన్‌హాల్ జరుగుతున్న ఎస్ఎఫ్ఐ విద్యార్థుల విద్య వైజ్ఞానిక శిక్షణ తరగతుల్లో ఆయన పాల్గొని అస్తిత్వ ఉద్యమాలపై వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కేంద్రంలోని బీజేపీ మతపరంగా ఏర్పడిన పార్టీ అన్నారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షుడు ప్రసన్నకుమార్, రాష్ట్ర గర్ల్స్ కన్వీనర్ పావని, జిల్లా అధ్యక్షుడు చందు, జిల్లా ప్రధాన కార్యదర్శి హరీష్, సహాయ కార్యదర్శి సంతోష్, దుర్గా ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

మెగా రక్తదాన శిబిరం

ఇచ్ఛాపురం: ప్రపంచ రక్తదాన దనోత్సవం పురస్కరించుకొని 14న మెగా రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేస్తున్నట్టు ఇచ్ఛాపురం జేసీఐ సంస్థ అధ్యక్షుడు షన్ముఖరావు తెలిపారు. శ్రీకాకుళం సర్వజన ఆసుపత్రి సౌజన్యంతో ఇచ్ఛాపురం ప్రభుత్వ ఆసుపత్రి ఆవరణలో శుక్రవారం ఉదయం 9గంటలకు ప్రారంభిస్తున్నట్టు తెలిపారు.

మిగులు సీట్ల భర్తీకీ దరఖాస్తుల ఆహ్వానం

ఇచ్ఛాపురం: పురుషోత్తపురం ఏపీ ఆదర్శ పాఠశాలలో 7, 8 తరగతుల్లో ఖాళీగా ఉన్న సీట్లు భర్తీ కోసం దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్టు ప్రిన్సిపాల్ వైకుంఠరావు బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. 7వ తరగతిలో ఐదు సీట్లు, 8వ తరగతిలో రెండు సీట్లు ఖాళీగా ఉన్నాయన్నారు. ఈ నెల 15వ తేదీ లోగా పాఠశాలకు వచ్చి దరఖాస్తులు చేసుకోవాలని పూర్తి వివరాలకు 90322 20333 మొబైల్ నెంబరులో సంప్రదించాలని తెలిపారు.

పీఏసీఎస్, ఏఎంసీ చైర్మన్ల రాజీనామా

ఇచ్ఛాపురం: పీఏసీఎస్ అధ్యక్షుడు నర్తు నరేంద్ర, ఏఎంసీ చైర్మన్ బాబూరావు తమ తమ పదవులకు రాజీనామా చేస్తున్నట్టు బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

ఎస్ఎం పురం పీఏసీఎస్ అధ్యక్షుడు..

ఎచ్చెర్ల: ఎస్ఎం పురం పీఏసీఎస్ అధ్యక్ష పదవికి సనపల నారాయణరావు బుధవారం రాజీనామా చేశారు. రాష్ట్రంలో వైసీపీ ఓటమి చెందడంతో ఆయన ఈ నిర్ణయం తీసుకున్నారు. ఈ మేరకు రాజీనామా పత్రాన్ని పీఏసీఎస్ సీఈవోకు అందజేశారు.

16 నుంచి ఉమారుద్రకోటేశ్వర స్వామి కల్యాణోత్సవాలు

శ్రీకాకుళం కల్చరల్: ఉమారుద్రకోటేశ్వరస్వామి వారి వార్షిక కల్యాణోత్సవాలు ఈ నెల 16వ తేదీ నుంచి నిర్వహించనున్నట్టు అర్చకులు ఆరవెల్లి సీతారామ శర్మ, రాంజీ బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. 16వ ధ్వజారోహణం, 17న స్వామి వారి కల్యాణోత్సవం, 18న హోమాలు, 20న స్వామివారికి మంగళ శాసనములు, 21 నాగావళి నదిలో ఉత్సవ విగ్రహాలకు త్రిశూల స్నానం, ఊరేగింపు ఉంటుందన్నారు.

పవన్ కల్యాణ్ మంత్రిగా ప్రమాణంపై హర్షాతిరేకాలు


పవన్ కటౌట్ వద్ద సంబరాలు చేస్తున్న అభిమానులు

పర్లాకిమిడి: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మంత్రిగా జనసేన అధ్యక్షుడు పవన్ కల్యాణ్ ప్రమాణ స్వీకారం సందర్భంగా పర్లాకిమిడిలో ఆయన అభిమానులు సంబరాలు చేశారు. బుధవారం బస్టాండ్ వద్ద భారీ కేక్ కట్ చేశారు. రాజుగారి కోట వద్ద భారీ కటౌట్ ఏర్పాటు చేసి జై పవన్.. జై జనసేన అంటూ నినాదాలు చేశారు. ఇక నవ్యాంధ్ర ప్రదేశ్‌లో నవశకం ప్రారంభమైందని, పవన్ కల్యాణ్ పేదల పక్షాన ఉంటారని వారు పేర్కొన్నారు.

ఒడిశా సీఎంగా మోహన్


ముఖ్యమంత్రి మోహన్ చరణ్‌ను అభినందిస్తున్న ప్రధాని మోదీ

పర్లాకిమిడి: ఒడిశా సీఎంగా మోహన్ చరణ్ మాఝీ బుధవారం ప్రమాణ స్వీకారం చేశారు. 24 ఏళ్ల తరువాత బీజేపీ తరఫున సీఎం ఎన్నికపై ఆ పార్టీ నేతల్లో హర్షాతిరేకాలు వ్యక్తమవుతున్నాయి. ప్రమాణ స్వీకారానికి ప్రధాని మోదీ, కేంద్ర మంతులు అమిత్ షా, రాజ్‌నాథ్ సింగ్, జేపీ నడ్డా, వివిధ రాష్ట్రాల ముఖ్యమంత్రులు హాజరయ్యారు. ఈ సందర్భంగా భువనేశ్వర్‌లో పోలీస్ భద్రతా ఏర్పాట్లు చేశారు. ప్రధాని మోదీ మధ్యాహ్నం 2.30 గంటలకు విమానాశ్రమానికి చేరుకున్నారు. అక్కడి నుంచి నేరుగా రాజ్‌భవన్‌కు చేరుకున్నారు. సాయంత్రం 4.30 గంటలకు అక్కడి నుంచి బయలుదేరి 4.45 గంటలకు జనతా మైదాన్‌కు చేరుకున్నారు. అనంతరం ఒడిశా కొత్త సీఎం ప్రమాణ స్వీకారోత్సవంలో పాల్గొని అభినందించారు.

ఆహ్లాదానికి దూరంగా..!


వెదురు బుట్టలు అల్లుకుంటున్న మేదరులు

- నిర్లక్ష్యానికి గురైన నెహ్రూ పార్కు
- టీడీపీ హయాంలో ఎంపీ లాడ్స్ రూ.10 లక్షలు మంజూరు
- ప్రభుత్వం మారడంతో నిలిచిన నిధులు
- ఇప్పుడు మళ్లీ అధికారంలోకి టీడీపీ
- అభివృద్ధిపై ఆశగా పట్టణవాసులు

(పొందూరు)

పట్టణంలో పార్కులు ఆహ్లాదాన్ని పంచడానికి ఉంటాయి. ఖాళీ సమయాల్లో సేదదీరడానికి పార్కులను వేదికగా చేసుకుంటారు. కాని మండల కేంద్రంలో ఉన్న నెహ్రూ పార్కు ఆహ్లాదానికి దూరంగా ఉంది. పెద్దలు సేదదీరడానికిగాని, పిల్లలు ఆటలు ఆడుకోవడానికి గాని అనువుగా లేకుండాపోయింది. పార్కు నిర్వహణ విషయంలో పంచాయతీ అధికారులు నిర్లక్ష్యం చూపడంతో ఆహ్లాదాన్ని పంచాల్సిన పార్కు అసాంఘిక కార్యకలాపాలకు నిలయంగా మారింది. వైసీపీ ప్రభుత్వంలో పార్కు అభివృద్ధికి పాటుపడాల్సిన సర్పంచ్‌గాని స్థానిక ఎమ్మెల్యేగాని నిధులు మంజూరు చేయకపోవడంతో అభివృద్ధికి ఆమడ దూరంలో నిలిచిపోయింది. పార్కులో మేదరులు బుట్టలు అల్లుకోవడంతో పార్కునిండా చెత్తతో నిండిపోయింది. పార్కులోను మందుబాబులు పూటుగా తాగుతుండడంతో పార్కు మొత్తం మద్యం సీసాలు, గ్లాసులు పేరుకుపోయాయి. పార్కులోనే మూత్రవిసర్జన చేస్తుండడంతో దుర్గంధం వెదజల్లుతోంది.

2018లో ఎంపీ నిధులు

నెహ్రూ పార్కు అభివృద్ధికి టీడీపీ ప్రభుత్వ హయాంలో టీడీపీ నాయకుల చొరవతో అప్పటి ఎంపీ రామ్మోహన్ నాయుడు రూ.10 లక్షలు ఎంపీ లాడ్స్ నిధులు 2018లో విడుదల చేశారు. కాని ఈ నిధులు అభివృద్ధికి ఏ మాత్రం సరిపోవని నాయకులు ఎంపీ దృష్టికి తీసుకువెళ్లడంతో మరిన్ని నిధులు మంజూరుకు హామీ ఇచ్చారు. ఈ క్రమంలో వైసీపీ ప్రభుత్వం రావడంతో ఆ పార్టీ నాయకులు ఈ పార్కు అభివృద్ధిని పట్టించుకోలేదు.

తుప్పు పడుతున్న పరికరాలు

పార్కును అభివృద్ధి చేయాలనే లక్ష్యంతో పొందూరుకు చెందిన ఫ్రెండ్స్ అసోసియేషన్ అనే స్వచ్ఛంద సంస్థ రూ.50 వేలతో చిన్నారులకు ఆటల పరికరాలతో పాటు కూర్చోవడానికి బల్లలను అభివృద్ధి చేశారు. కాని పంచాయతీ పట్టించుకోకపోవడంతో నిరుపయోగంగా మారి, తుప్పుపడుతున్నాయి.

పార్కులోనే ట్యాంకు నిర్మాణం

పార్కును ఆహ్లాదంగా తయారు చేయాల్సిన అధికారులు పార్కులోనే ట్యాంకు నిర్మాణం చేపట్టారు. పొందూరు పట్టణంలో ప్రభుత్వ స్థలాలు పుష్కలంగా ఉన్నా వైసీపీ ప్రభుత్వం పార్కులోనే ట్యాంకు నిర్మాణం చేపట్టడంపై పట్టణవాసులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

ఇప్పటికైనా మారేనా..

పార్కు అభివృద్ధికి టీడీపీ నాయకులు అప్పట్లో చొరవ చూపడం, ప్రస్తుతం రాష్ట్రంలో టీడీపీ ప్రభుత్వం ఏర్పడడం, మరోసారి రామ్మోహన్ నాయుడు ఎంపీ కావడమే కాకుండా కేంద్రమంత్రి కావడంతో పార్కు అభివృద్ధికి కావాల్సిన నిధులు మంజూరు చేస్తారని పట్టణవాసులు ఆశ పడుతున్నారు. కచ్చితంగా ఈసారి పార్కుకు మహర్దశ పడుతుందని పట్టణవాసులు ఎదురుచూస్తున్నారు.


నిర్లక్ష్యానికి గురైన పొందూరులోని నెహ్రూ పార్కు



సభా వేదిక వద్ద కోలాహలం





వేదిక ముందు నందమూరి, నారా కుటుంబ సభ్యులతో హీరో రామ్‌చరణ్

చంద్రబాబు అనే నేను..
ప్రభంజనమై మేమూ..

ప్రజాతీర్పునకు పట్టాభిషేకమైంది. జనం ప్రభంజనమై పండుగలా కదిలింది. అభిమాన కోలాహలం నడుమ కేసరపల్లి జయకేతనమై ఎగరగా, గన్నవరం జనవరమై జేజేలు పలికింది. 'నారా చంద్రబాబు నాయుడు అను నేను..' అనే మాటతో అభిమాన సంబరాలు అంబరాన్నంటాయి. కేసరపల్లిలో బుధవారం ఉదయం జరిగిన టీడీపీ కూటమి ప్రమాణస్వీకార మహోత్సవానికి అతిరథ మహారథులు హాజరయ్యారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ, సినీ ప్రముఖులు రజనీకాంత్, చిరంజీవి ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. - విజయవాడ, ఆంధ్రజ్యోతి

కేసరపల్లిలో ఘనంగా టీడీపీ కూటమి మహా పట్టాభిషేకం

బస్సెక్కిన అభిమానం









చంద్రబాబు ప్రమాణస్వీకారం చేస్తుండగా నందమూరి రామకృష్ణ భావోద్వేగం, బాలకృష్ణ, భువనేశ్వరి అనురాగం, సభావేదిక వద్ద నాగలితో ఓ రైతు ప్రదర్శన



వేదికపై బాలకృష్ణ, రజనీకాంత్ దంపతులు, చిరంజీవి



జనసేన, టీడీపీ, బీజేపీ స్టిక్కరింగ్ స్కూటర్లపై వినూత్నంగా..

ప్రతిభను ప్రోత్సహించేందుకు మెగా టాలెంట్ టెస్ట్



విజేతలకు పురస్కారాలను అందజేస్తున్న కరస్పాండెంట్ కవిటి భారతి

కాశీబుగ్గ: గ్రామీణ ప్రాంత విద్యార్థుల్లో ప్రతిభను వెలికి తీసేందుకు శ్రీ కృష్ణ సాహితి స్కాలర్ షిప్ టెస్ట్ నిర్వహించి నట్లు చిన బాడాంలోని సాయి శిరీషా హైస్కూల్ కరస్పాం డెంట్ కవిటి భారతి తెలి పారు. ఈనెల 6న నిర్వహిం చిన టాలెంట్ టెస్ట్ విజేతలకు బుధవారం పాఠశాల ఆవరణలో నగదు పురస్కారాలు అందించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ఒకటి నుంచి 8వ తరగతి విద్యార్థులకు ఈ టాలెంట్ టెస్ట్ నిర్వహించామన్నారు. సుమారు 40 మంది విద్యా ర్థులు ఈ ప్రతిభా పరీక్షల్లో పాల్గొన్నారన్నారు. రూ.5 వేల వంతున నలుగురికి, రూ.3 వేలు వంతున నలుగురికి, రూ.2 వేల వంతున ముగ్గురికి, రూ.1000 వంతు న ఇద్దరికి నగదు పురస్కారాలను అందజేశారు. కార్యక్ర మంలో విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

మాజీ వైస్ ఎంపీపీ 'బత్సల' మృతి



బత్సలరాజు (ఫైల్)

వజ్రపుకొత్తూరు: టీడీపీ సీనియర్ నాయకుడు, మాజీ వైస్ ఎంపీపీ బత్సల రాజు బుధవారం మృతి చెందారు. గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతున్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. కొమ రల్తాడ పంచాయతీకి మూడుసార్లు సర్పంచ్‌గా, ఎంపీటీసీగా పని చేసిన రాజు టీడీపీ జిల్లా సమన్వయ కమిటీ సభ్యుడిగా వ్యవ హరించారు. దివంగత నేత ఎర్రన్నాయుడి అనుచరుడిగా గుర్తింపు పొందారు. రాజు మృతితో గ్రామంలో విషాద ఛాయలు అలముకున్నాయి. స్వగ్రా మంలో బుధవారం అంత్యక్రియలు నిర్వహించారు.

పాఠశాలలకు పాఠ్యపుస్తకాల పంపిణీ

పలాసరూరల్: మండల రీసోర్స్‌కేంద్రం వద్ద బుధవారం ఎంఈవోలు సీహెచ్ శ్రీనివాస రావు, చెరుకుపల్లి సత్యం పాఠశాలల హెచ్‌ఎంలకు పాఠ్యపుస్తకాలను పంపిణీ చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలంలో 7,315 మంది విద్యార్థులుండగా 64,147 పాఠ్య పుస్తకాలు అవసరం కాగా, సుమారు 50 వేల పాఠ్య పుస్తకాలు వచ్చాయన్నారు. వీటిని ఆయా పాఠశాలలకు అందిస్తున్నామన్నారు. కార్యక్రమంలో ఎంఐఎస్ కోఆర్డినేటర్ పి.బాలరాజు, శివకుమార్, శేషగిరి, సునీల్, కేశవరావు పాల్గొన్నారు. ● **మందస:** మందస మండలానికి 7415 మంది విద్యార్థులకు కిట్లు పంపిణీకి సన్నాహాలు చేస్తున్నారు. బ్యాగ్‌తో పాటు పాఠ్య పుస్తకాలు, వర్క్‌బుక్‌లను అందించనున్నట్లు ఎంఈవో లక్ష్మణరావు తెలిపారు. కార్యక్రమంలో ఎంఈవో- 2 ఎం.భాస్కరరావు, సిబ్బంది పాల్గొన్నారు.

బాలకార్మిక వ్యవస్థను రూపుమాపాలి

● జూనియర్ సివిల్ న్యాయాధికారి తేజా చక్రవర్తి

టెక్కలి: బాలకార్మిక వ్యవస్థను రూపుమాపాలని, దీనిని ప్రతి ఒక్కరు బాధ్యతగా తీసుకోవాలని జూనియర్ సివిల్ న్యాయాధికారి ఎస్‌హెచ్‌ఆర్ మల్లా తేజా చక్రవర్తి అన్నారు. బుధవారం బాలకార్మిక వ్యవస్థ నిర్మూలన దినం సందర్భంగా రాష్ట్ర, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆదేశాల మేరకు స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో ఐసీడీఎస్ సిబ్బందితో న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నేటి బాలలే రేపటి పౌరులని, బాలబాలికలను పనిలో పెట్టుకోవడం చట్టరీత్యా నేరమని, నిబంధనలు పాటించకుంటే శిక్షలు విధించబడతాయన్నారు. 14 ఏళ్ల లోపు బాలబాలికలకు ప్రభుత్వం ఉచిత నిర్బంధ విద్య అందిస్తోందని, ప్రతి ఒక్కరూ చదువుకోవాలన్నారు. కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు దివ్వల వివేకానంద, ఎంపీడీవో కె.విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

ఎల్.ఎన్.పేట: బాల కార్మికులు లేని సమాజం తయారవ్వాలని దీనికి ప్రతి ఒక్కరూ బాధ్యత వహించాలని సక్షం సంస్థ జిల్లా కన్వీనర్ మన్మథ కుమార్ మిశ్రో అన్నారు. తెలిపారు. ప్రపంచ బాలకార్మిక వ్యవస్థ నిర్మూలన దినం సందర్భంగా లక్ష్మీనర్సుపేటలో బుధవారం గ్రామస్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు కె.బృందావనరావు, ఐ.విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న జూనియర్ సివిల్ న్యాయాధికారి

డీసీసీబీ చైర్మన్ పదవికి కరిమి రాజీనామా

వెదుళ్లవలస(పోలాకి): డీసీసీబీ చైర్మన్ కరిమి రాజేశ్వరరావు బుధవారం రాజీనామా చేశారు. ఈ మేరకు రాజీనామా లేఖను సీఈవో బి.రాంబాబుకి అందజేశారు. ఇటీవల జరిగిన ఎన్నికల్లో వైసీపీ పరాజయం కావడంతో తన పదవికి రాజీనామా చేస్తున్నట్లు ఆయన తెలిపారు. డీసీసీబీ చైర్మన్‌గా కాకుండా పోలాకి సహకార సొసైటీ అధ్యక్ష పదవికి రాజీనామా చేశానన్నారు. సొసైటీ డైరెక్టర్లు కూడా రాజీనామా చేసి సీఈవోకి పత్రాలను అందించారని రాజేశ్వరరావు తెలిపారు.

ఘనంగా పెంటపోలమ్మ ఆలయ వార్షికోత్సవం

కాశీబుగ్గ: పలాస-కాశీబుగ్గ పదోవార్డులోని శ్రీ పెంటపోలమ్మ అమ్మవారి ఆలయ 5వ వార్షికోత్సవం బుధవారం ఘనంగా నిర్వహించారు. ఉదయం అమ్మవారికి మంగళ స్నానాలు, పసుపు, కుంకుమ, చందనంతో అభిషేకాలు చేశారు. వివిధ రకాల పూలతో ప్రత్యేక పూజలు చేశారు. అలాగే హోమాలు, కుంకుమ పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ పెంట సంజీత్, సభ్యులు బమ్మిడి షణ్ముఖరావు, విజయ్, భగీరథి, నాగరాజు, గిరి, ఉమాకాంత్, వైకుంఠరావు, పాపారావు తదితరులు పాల్గొన్నారు.

వైఎస్ఆర్ విగ్రహం ధ్వంసం

సంతబొమ్మాళి: హనుమంతుపురంలో దివంగత మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర రెడ్డి విగ్రహాన్ని గుర్తు తెలియని వ్యక్తులు మంగళవారం అర్ధరాత్రి ధ్వంసం చేసి పక్కన ఉన్న ముళ్ల పొదల్లో పడేశారు. ఈ ఘటనపై కలెక్టర్, ఎస్పీలకు ఫిర్యాదు చేస్తున్నట్లు స్థానిక వైసీపీ నాయకులు తెలిపారు.

నకిలీ విత్తనాలు, ఎరువులు విక్రయిస్తే చర్యలు

జలుమూరు: నకిలీ విత్తనాలు, ఎరువులు విక్రయిస్తే చర్యలు తప్పవని ఏడీఏ రవీంద్ర భారతి అన్నారు. చల్లవానిపేట కూడలిలోని ఎరువులు దుకాణాలను బుధవారం పరిశీలించి రికార్డులు తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రైతులు కొనుగోలు చేసిన ఎరువులు, విత్తనాలకు తప్పనిసరిగా రసీదు అందజేయాలని ఆదేశిం చారు. ప్రభుత్వం నిర్దేశించిన ధరలు మాత్రమే ఎరువులు, విత్తనాలు, పురుగుమందులు విక్రయించాలన్నారు. నిబంధనలు ఉల్లంఘిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. విత్తనాలు కొనుగోలు చేసిన ప్రతీ రైతు విత్తనాలను పొలంలో వేసే ముందు ఇంటి వద్ద మొలక శాతాన్ని పరిశీలించాలన్నారు. వ్యవసాయాధికారి కె.సురేష్ తదితరులు పాల్గొన్నారు.

మృతి చెందిన వీఆర్వో కుటుంబానికి ఆర్థికసాయం

కొత్తూరు: గూనభద్ర గ్రామ సచివాలయ వీఆర్వోగా పనిచేస్తున్న గొట్టిపల్లి గ్రామానికి చెందిన గొర్లె రమేష్ ఇటీవల అనారోగ్యానికి గురై మృతి చెందగా ఆయన కుటుంబానికి రెవెన్యూ ఉద్యోగులు సాయమందించారు. రెవెన్యూ సచివాలయ ఉద్యోగులు రూ.లక్ష విరాళం సేకరించి బుధవారం రమేష్ కుటుంబ సభ్యులకు అందించారు. కార్యక్రమంలో ప్రవీణ్, ప్రభాకర్, అల్లు తిరుపతి, నవీన్ పాల్గొన్నారు.

అచ్చెన్నకు అభినందనల వెల్లువ

(ఆంధ్రజ్యోతి బృందం)

టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు, టెక్కలి ఎమ్మెల్యే కింజరాపు అచ్చెన్నాయుడు మంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన సందర్భంగా ఆ పార్టీ నేతలు, కార్యకర్తల్లో హర్షాతిరేకాలు వ్యక్తమవుతున్నాయి. ఈ సందర్భంగా అచ్చెన్నాయుడును జిల్లాకు చెందిన పలువురు టీడీపీ నేతలు, మహిళా నేతలు విజయవాడలో ఆయనను కలిసి శాలువలు కప్పి, పుష్పగుచ్ఛాలిచ్చి అభినందించారు.



ఎచ్చెర్ల: అచ్చెన్నాయుడుతో టీడీపీ సీనియర్ నాయకులు చౌదరి బాబ్జీ, ధనలక్ష్మి, టీడీపీ నాయకులు



నందిగాం/టెక్కలి: అచ్చెన్నాయుడుతో టీడీపీ నాయకులు



కొత్తూరు: అచ్చెన్నాయుడును అభినందిస్తున్న టీడీపీ నేతలు



టెక్కలి: అచ్చెన్నాయుడును అభినందిస్తున్న టీడీపీ మండల అధ్యక్షుడు బగాది శేషగిరి



అరసవల్లి: అచ్చెన్నను అభినందిస్తున్న నగర పార్టీ అధ్యక్షుడు మాదారపు వెంకటేష్

